అందరిలో ఉన్నప్పుడు.. చూపుని
నలుగురిలో ఉన్నప్పుడు.. మాటను
ఒంటరిగా ఉన్నప్పుడు.. ఆలోచనలను
కాపాడుకోగలిగితే..! నిన్ను మించిన
మేధావి మరొకరు ఉండరు.


# DD9 వార్త
తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com

సంపుటి : 01 సంచిక : 181 మంగళవారం, 17, ఫిబ్రవరి 2026 , పేజీలు - 06 వెల : 3/-


## బీజేపీ ఓట్ల శాతం పెరిగింది

**హైదరాబాద్:** తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో పార్టీ ఓట్ల శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. గతంతో పోలిస్తే ఎక్కువ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడం పార్టీ బలోపే తానికి సంకేతమని పేర్కొన్నారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో బీజేపీ ఎదుగు దలను అడ్డుకునేందుకు ఇతర పార్టీలు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని రామచందర్ రావు అన్నారు. భైంసాలో బీజేపీ విజయం సాధించ ̆కుండా చేయాలని చాలా ప్రయత్నాలు జరిగా యని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 15 మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టిపోటీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఇది రాష్ట్రంలో బీజేపీ ప్రభావం పెరుగుతున్న దానికి నిదర్శనమని రామచందర్ రావు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.

ఎఐ సమ్మిట్‌కు భారత్ వేదిక కావడం

## గర్వకారణం

ప్రపంచ దేశాలకు ప్రధాని మోడీ ఆహ్వానం




2లో

## బిల్‌గేట్స్‌కు ఆహ్వానం పలకడం ఆనందం

పలు రంగాల్లో ఆయనతో చర్చిస్తున్నాం

ఎక్స్ వేదికగా ఐటీశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి



2లో



శబరిమల తదితర ప్రాంతాల్లో

## మహిళలకు ప్రవేశం

**విచారణకు 9మంది న్యాయమూర్తులతో ధర్మాసనం**

**ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 22 వరకు సుప్రీం విచారణ**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి16 :** కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ 2018లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తీర్పును సమీక్షించాలని కోరుతూ దాఖలైన 67 పిటిషన్లపై త్వరలో విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. పలు మతపరమైన ప్రదేశాలలో మహిళల ప్రవేశంపై నిషేధానికి సంబంధించి మార్చి 14లోపు లిఖితపూర్వక నివేదికలు సమర్పించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ

గందరగోళంగా మున్సిపల్ ఛైర్మన్ల

# ఎంపిక




**మెజార్టీ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు హస్తగతం**

**ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగా**

**హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం**

**ఎక్స్ అఫీషియో సభ్యలల బలంతో కాంగ్రెస్ పైచేయి**

**ఏడు కార్పోరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్**

**కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటన**

**కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి**

**కోరం లేక 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా**

**హైదరాబాద్,ఫిబ్రవరి16 :** తెలంగాణలో మున్సిపల్ ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎన్నికలో తీవ్ర గందరగోళం నడిచింది. పలుచోట్ల ఫిరాయింపులు చోటుచేసుకున్నాయి. అత్యధిక సీట్లు సాధించినా కొన్నిచోట్ల ఎక్స్ ఆఫీషియో సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ పలు మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. జనగామ, తొర్రూరు తదితర ప్రాంతాల్లో గందరగోళం వల్ల ఎన్నికను వాయిదా వేశారు. ఇకపోతే అధికార కాంగ్రెస్ పార్టీ అన్నిచోట్లా ఆధిక్యం ప్రదర్శించింది. హంగ్ ఏర్పడిన చోట్ల పైచేయి సాధించింది. సిఎం రేంవత్ ఆదేశాలతో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. నిజామబాద్ కార్పోరేషన్ను కైవసం చేసుకుంది. మొత్తం ఏడు మున్సిపల్ కార్పొరేషన్లకు సోమవారం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక జరిగింది. మెజార్టీ ఛైర్మన్లు, వైస్ ఛర్మన్లు హస్తగతం అయ్యాయి. ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగావేసింది. హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం ఫలితాన్ని సాధించింది. ఏడు కార్పోరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్, కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటించింది. కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి నిజామాబాద్‌లో ఖంగు తింది. కరీంనగర్, నిజామాబాద్,రామగుండం, మహబూబ్‌నగర్, నల్లగొండ, మంచిర్యాల, కొత్తగూడెం కార్పొరేషన్లకు మేయర్, డిప్యూటీ మేయర్లను ఎన్నుకున్నారు. ఆయా కార్పొరేషన్లలో ఎన్నికైన వారి వివరాలు మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది

**ఫలితాలపై బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు విశ్లేషణ**



**హైదరాబాద్,ఫిబ్రవరి 16 :** తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో పార్టీ ఓట్ల శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. గతంతో పోలిస్తే ఎక్కువ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడం పార్టీ బలోపేతానికి సంకేతమని పేర్కొన్నారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకు ఇతర పార్టీలు

మిగతా2లో...

## పట్టణాల్లో కాంగ్రెస్‌కు ప్రజల భారీ మద్దతు

● ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజల తీర్పు ● రాజకీయాలకు అతీతంగా మధిర అభివృద్ధి ● మధిరలో మీడియాతో డిప్యూటి సిఎం భట్టి



**ఖమ్మం,ఫిబ్రవరి 16 :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మధిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా పట్టణాల్లో కాంగ్రెస్‌కు ఈ స్థాయిలో ప్రజలు పట్టం కట్టడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం , ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 90 నుంచి 95 మున్సిపాలి టీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. మిగతా2లో...

## కరీంనగర్‌పై బిజెపి జెండా

● మేయర్‌గా కొలగాని శ్రీనివాస్ ఎన్నిక ● డిప్యూటి మేయర్‌గాసునీల్ రావు ఎంపిక ● బిజెపికి లాభించిన బిఆర్ఎస్ తటస్థ వైఖరి




**కరీంనగర్,ఫిబ్రవరి 16 :** తీవ్ర ఉత్కంఠ రేపిన కరీంనగర్ కార్పొరేషన్‌ను భాజపా దక్కించుకుంది. మేయర్ పీఠం దక్కిం చుకు నేందుకు కాంగ్రెస్ వేసిన పాచిక పారలేదు. దీంతో కరీంనగర్ పట్టణ మేయర్‌గా ఆ పార్టీకి చెందిన కొలగాని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో మేయర్ పీఠాన్ని కమలదళం కైవసం చేసుకుంది. డిప్యూటీ మేయర్‌గా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటించారు. మేయర్ పీఠాన్ని దక్కించుకో వడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యూహాత్మ కంగా వ్యవహరించారు. కరీంనగర్ కార్పొరేష న్‌లో భాజపా అత్యధికంగా 30 స్థానాల్లో గెలిచి నప్పటికీ మ్యాజిక్ సంఖ్యను చేరుకొని పీఠాన్ని కైవసం చేసుకుంటుందా.. అనే విషయంలో సందిగ్ధత కొనసాగింది. ఎట్టి పరిస్థితుల్లో మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ మిగతా2లో...

## 105 మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక

**11 మున్సిపాలిటీల్లో ఛైర్మన్ల ఎన్నిక వాయిదా**

**84 కాంగ్రెస్ ,17 బీఆర్ఎస్, 1 బిజెపి**




2లో

## ఇక శరవేగంగా నిజామాబాద్ అభివృద్ధి

- ప్రత్యేక నిధులతో ప్రాధాన్యం

ఇస్తామన్న మంత్రి ఉత్తమ్



**నిజామాబాద్,ఫిబ్రవరి 16 :** నిజామాబాద్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. అందుకోసం నిధులు ప్రత్యేక కేటాయించనున్నట్లు చెప్పారు. నిజామాబాద్‌లో ఎంఐఎంతో కలిసి కాంగ్రెస్ మేయర్ పీఠాన్ని దక్కించుకున్న సంగతి తెలిసిందే. మేయర్‌గా ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా సల్మా తహసీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. రహదారులు, అభివృద్ధి విషయంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వబోతోందని చెప్పారు. తెలంగాణలో నిజామాబాద్ ఓ గొప్ప నగరంగా అభివృద్ధి చెందాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు కృషి

మిగతా2లో...

# గందరగోళంగా మున్సిపల్ ఛైర్మన్ల ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

ఈ విధంగా ఉన్నాయి. కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. మేయర్: కొలగాని శ్రీనివాస్ (బీజేపీ),డిప్యూటీ మేయర్: వై.సునీల్ రావు (బీజేపీ) ఎన్నియ్యారు. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్: ఉమారాణి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్మాతాహిన్ (ఏఐఎంఐఎం) ఎన్నికయ్యారు. ఇక్కడ ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌పై పాగా వేశారు. నిజానికి బిజెపి మెజార్టీ సీట్లు సంపాదించిన లాభం లేకుండా పోయింది. రామగుండం కార్పొరేషన్‌లో మేయర్: మహంకాళి స్వామి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: పాతిపల్లి ఎల్లయ్య (కాంగ్రెస్)లు ఎన్నియ్యారు. నల్గొండ కార్పొరేషన్ మేయర్: ముర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: మహమ్మద్ అష్రఫ్ అలీ అమర్ (ఏఐఎంఐఎం)లు ఎన్నికయ్యారు. మంచిర్యాల కార్పొరేషన్ మేయర్: ధరణి మధుకర్ (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్ల రమ్య మహేశ్ (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్: మూడ్ గణెళిశ్ (సీపీఐ)డిప్యూటీ మేయర్: సిరిపురపు లలిత కుమారీ (కాంగ్రెస్) ఎన్నికలయ్యారు. మేయర్, డిప్యూటీ మేయర్ పదవులుపై సీపీఐ, కాంగ్రెస్ ఒప్పందం చేసుకున్నాయి. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్గా గుమల్ మమత (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: ఎం సురేందర్ రెడ్డి (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. ఇకపోతే హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా 11 మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్‌ఎన్నికలు వాయిదా పడ్డాయి. పలుచోట్ల బీఆర్‌ఎస్, బీజేపీ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవానికి గైర్హాజరయ్యారు. దీంతో కోరం లేక పాలకమండలి ఎన్నికను వాయిదావేస్తున్న ట్లు అధికారులు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, ఇంద్రేశం, భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లందు, జనగామ, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, నిర్మల్ జిల్లా ఖానాపూర్, మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి, ఇబ్రహీం పట్నం, ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్, మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ బల్దియాలో చైర్మన్, వైస్ చైర్మనేపేర్లు ఇంకా ఖరారు కాలేదు. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోరం లేకపోవడంతో వాయిదా పడింది. 12 మంది కౌన్సిలర్లకు గాను కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు, ఒక్క ఇండి పెండెంట్ కౌన్సిలర్ మాత్రమే సమావేశానికి హాజరై ప్రమాణ స్వీకారం చేశారు. మిగతా నలుగురు బీజేపీ సభ్యులు, నలుగురు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు గైరాజరయ్యారు. దీంతో కోరం లేక ఎన్నికలు వాయిదా వేశారు. బీజేపి, బీఆర్‌ఎస్ ల మధ్య జరిగిన మంతనాలు సయోధ్య కుదరలేదని తెలుస్తోంది.

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్‌ఆఫీస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్, సీపీఐ శ్రేణులు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో సుమారు రెండు గంటలు సేపు అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఉదయం 10.30గంటలు కు మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవాల్సిన కౌన్సిలర్లు..12.00 గంటల వరకు కూడా ఎవరు రాలేదు. దీంతో కోరం లేకపోవడంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు మందమర్రి తహసీల్దార్, ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతులకు ప్రభుత్వం తీపి కబురు

- సన్నవడ్ల బకాయిలు రూ.514.36 కోట్లు విడుదల

**హైదరాబాద్,ఫిబ్రవరి 16 :** ధాన్యం రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఖరీఫ్‌లో సన్న వడ్లు కొనుగోలుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను క్లియర్ చేస్తూ రూ.514.36 కోట్ల నిధులను విడుదల చేసింది. క్వింటల్‌కు రూ.500 చొప్పున బోనస్ రూపంలో రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. దీని ద్వారా సుమారు 2.17 లక్షల మంది రైతులు నేరుగా లబ్ది పొందనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మొత్తం 1,939.58 కోట్ల రూపాయల బోనస్‌ను చెల్లించింది. రాష్ట్రంలో సన్న బియ్యం సాగును ప్రోత్సహించడం, రైతులకు మెరుగైన గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రాధాన్యంగా .. ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపులు, ఎమ్‌ఎస్‌పీతో పాటు అదనపు ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది.

ఈ నిధుల విడుదలతో పెండింగ్ బకాయిలు దాదాపు పూర్తిగా క్లియర్ అయ్యే అవకాశం ఉంది. రైతులు తమ బ్యాంక్ ఖాతాలను చెక్ చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత కొనుగోలు కేంద్రాలు, సివిల్ సప్లైస్ శాఖను సంప్రదించాలని అధికారులు సూచించారు. పెండింగ్ బకాయిలు విడుదలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కరీంనగర్‌పై బిజెపి జెండా

(మొదటి పేజీ తరువాయి)

రెండ్రోజుల క్రితం ధీమా వ్యక్తం చేసినా ఆదివారం చోటుచేసుకున్న పరిణామాలు ఆసక్తిని రేపాయి. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం, ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్(ఏఐఎఫ్‌బీ) సభ్యులు, స్వతంత్రులు కలిసి ఎలాగైనా కార్పొరేషన్‌ను తమకు అనుకూలంగా మలచుకోవాలనే విధంగా చక్రం తిప్పారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ నగర శివారులోని ఓ రిసార్టులో వేర్వేరుగా క్యాంపులు నిర్వహించారు. మేయర్ పదవి కోసం ఇరువర్గాలు భాజపా, కాంగ్రెస్ మధ్య సంఖ్యాపరంగా దోబూచులాట కొనసాగింది. చివరికి మేయర్ పీఠాన్ని భాజపా దక్కించుకోవడంతో ఉత్కంఠకు తెరపడింది. ఈ ఎన్నికలో కాంగ్రెస్ మేయర్ అభ్యర్థికి 21 మంది కార్పొరేటర్లు మద్దతు పలికారు. బీఆర్‌ఎస్ తటస్థంగా వ్యవహరించింది. బీఆర్‌ఎస్ ఎటువైపు మొగ్గు చూపకుండా తటస్థంగా ఉండటంతో, బీజేపీ అభ్యర్థి 34 ఓట్లతో విజయం సాధించారు. దీంతో మొదటి సారి కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ దక్కించుకుంది.

ఇటీవలి మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 66 డివిజన్లు ఉండగా.. బీజేపీ 30 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 14 స్థానాలు, బీఆర్‌ఎస్ 9 స్థానాలు, స్వతం త్రులు 8 స్థానాలు, ఎంఐఎం 3 సీట్లు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రెండు స్థానాల్లో విజయం సాధించాయి. ఇక్కడ ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లభించక పోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఈ ఫలితాలతో హంగ్ నెలకొన్నప్పటికీ.. స్వంతంత్రులు, ఇతరుల అభ్యర్థులతో బీజేపీ మేయర్ పదవిని దక్కించుకుంది.

# 105 మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక

**హైదరాబాద్,ఫిబ్రవరి 16 :**తెలంగాణ వ్యాప్తంగా 105 మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. మరో 11 మున్సిపాలిటీల్లో ఛైర్మన్ల ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో 84 కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. 17 బీఆర్ఎస్ చేజిక్కించుకుంది. ఒక స్థానంలో భాజపా విజయం సాధించింది. మూడు చోట్ల స్వతం త్ర అభ్యర్థులు ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. మొత్తం 116 మున్సి పాలిటీలకు ఈ నెల 11న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఫలితాల సమయానికి 90 స్థానాల్లో వివిధ పార్టీలు స్పష్టమైన మెజార్టీ కనబరచగా.. 36 స్థానాల్లో హంగ్ పరిస్థితి ఏర్పడింది. కాగా, వివిధ పార్టీల మధ్య పొత్తులు, స్వతంత్ర అభ్య ర్థులమద్దతుతోకొన్నిమున్సిపాలిటీల్లో ఛైర్ పర్సన్లు ఎన్నికయ్యారు.

# సిఎం చంద్రబాబుతో తుమ్మల భేటీ



**అమరావతి,ఫిబ్రవరి 16**

: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం అమరావతిలో సమావేశం అయ్యారు. ఈభేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా పునర్విభజనలో ఆంధ్రాలో కలిసిన 5 గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడానికి సహకరించాలని మంత్రి తుమ్మల కోరారు. తిరుమలలో తెలంగాణకి 5 ఎకరాల స్థలం కేటాయించాలని సీఎం చంద్రబాబుని తుమ్మల కోరారు. ఖమ్మంలో టీటీడీ దేవస్థానం నిర్మాణానికి సహకరించాలని సీఎం చంద్రబాబును మంత్రి తుమ్మల కోరారు. ఖమ్మం జిల్లా పెద్దవాగు మరమ్మత్తుల కోసం అయ్యే ఖర్చులో 85శాతం నిధులను విడుదల చేయాలని అభ్యర్థించారు. అదేవిధంగా సత్తుపల్లి, కొవ్వూరు రైల్వేలైన్, పెనుబల్లి, అమరావతి రైల్వేలైన్ నిర్మాణానికి కృషి చేయాలని విన్నవించారు. భద్రాచలం ముంపు బారిన పడకుండా నిర్మించిన కరకట్టకి సంబంధించి.. ఏపీలో కలిసిన భాగానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని మంత్రి తుమ్మల కోరారు.

# పట్టణాల్లో కాంగ్రెస్‌కు ప్రజల భారీ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

కేవలం గ్రామాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ అత్యంత బలంగా ఉందని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పట్టణ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఏకపక్షంగా గెలిపించిన ఓటర్లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, ప్రభుత్వం మరింత బాధ్యతగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి, పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భవిష్యత్తు ప్రణాళికల గురించి మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్ద డమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఇందుకోసం పారిశ్రామికీకరణ, మౌలిక వసతుల కల్పన , ఉద్యోగాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మధిర నియోజ కవర్గాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా 'డెవలప్మెంట్ కమిటీ'ని ఏర్పాటు చేయను న్నట్లు ప్రకటించారు. 'నో పాలిటిక్స్.. ఓన్లీ డెవలప్మెంట్ అనే నినాదంతో ముందుకు సాగుతామని, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఇక శరవేగంగా నిజామాబాద్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తుందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. నిజామాబాద్ నగర మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకోవడం అభివృద్ధికి సంకేతమని అన్నారు. మూడు ఓట్ల తేడాతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కాంగ్రెస్ పార్టీ గెల్చుకుందన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ నగర పాలక సంస్థలో బీజేపీ 28 సీట్లు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ 17, ఎంఐఎం 14, బీఆర్ఎస్ పార్టీ 1 గెలుచుకున్నాయి. నగర మేయర్ పీఠం దక్కాలంటే.. మ్యాజిక్ ఫిగర్ 31 రావాల్సి ఉంటుంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్‌కు మూడు అడుగుల దూరంలో బీజేపీ నిలిచిపోయింది. అలాంటి వేళ అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఎంఐఎంను తమ దారికి తెచ్చుకున్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఒక అభ్యర్థి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దాంతో నిజామాబాద్ మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. దాంతో నగర మేయర్‌గా ఉమారాణి పేరును ఖరారు చేశారు. అయితే బీజేపీని ఓడించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు కాళేశ్వరం, ఈ కార్ రేసింగ్ తదితర కేసుల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లను సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారో ఈ రోజు అర్థమైందమన్నారు. ఇందూరులో బీజేపీని ఓడించడానికి అనైతిక పొత్తుకు శ్రీకారం చుట్టారంటూ వారిపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ నిప్పులు చెరిగారు. బీజేపీ ఓటమిలో కాంగ్రెస్ రంగు పూసుకుని తిరిగే పోలీసుల హస్తం కూడా ఉందని ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ ఐదేళ్ల పదవి పూర్తయ్యే లోపు ఈ ఫలితాన్ని రివర్స్ చేసి చూపిస్తామని ఆయన శపథం చేశారు. అయితే ఈ మున్సిపల్ ఎన్నికల్లో నైతిక విజయం తమదేనని ప్రకటించారు. ఈ టర్మ్ అయ్యేలోపు కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకుంటుందని ఎంపీ

# ఏఐ సమ్మిట్‌కు భారత్ వేదిక కావడం గర్వకారణం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16 :** దేశ రాజధాని దిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమిట్ ను నిర్వహిస్తుండడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో పాల్గొనాల్సిందిగా ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచ దేశాలకు భారత యువత ప్రతిభ, సామర్థ్యం తెలుస్తాయని.. ప్రపంచ అభివృద్ధిలో భారత్ తన సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ముందడుగు వేస్తోందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ వేగంగా వృద్ధి చెందుతుందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనమన్నారు. గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న ఈ మొదటి ప్రధాన అంతర్జాతీయ ఏఐ సమిట్ మన దేశంలో జరుగుతుండడం గర్వకారణమన్నారు. సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే ఈ సదస్సు థీమ్‌పై మోదీ మాట్లాడుతూ.. ప్రపంచదేశాల పురోగతి కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో మన ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తిమంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందన్నారు. ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నేటినుంచి 20వ తేదీ వరకు దిల్లీలో జరగనున్న ఈ సదస్సుకు 45కు పైగా దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఆయా దేశాలు తమ ఏఐ అజెండాలను నిర్వచించుకోనున్నాయి. మన ప్రతిభను ప్రదర్శించడం, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను విస్తరించడం, విస్తృతం అవుతున్న అంకుర సంస్థల ఎకోసిస్టమ్‌ను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ సదస్సు ఉద్దేశం.

# బిల్‌గేట్స్‌కు ఆహ్వానం పలకడం ఆనందం

**అమరావతి,ఫిబ్రవరి 16 :** గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. బిల్ గేట్స్‌కు అమరావతి హృదయపూర్వక స్వాగతం పలుకుతోందని ఆయన పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయంలో బిల్ గేట్స్‌ను సహచర మంత్రులతో కలిసి సాదరంగా స్వాగతించడం ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్‌తో ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, సాంకేతిక ఆధారిత పరిపాలన రంగాల్లో భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేసే అంశాలపై సచివాలయంలో చర్చిస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ప్రజలకు పటిష్టమైన, అత్యంత ప్రభావం కలిగించే పరిష్కారాలను అందించేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో సన్నిహితంగా పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ ఎదురు చూస్తోందని మంత్రి లోకేశ్ తెలిపారు. గన్నవరం ఎయిర్‌పోర్టులో సహచర మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్‌లతో కలిసి బిల్ గేట్స్‌ను మంత్రి లోకేశ్ స్వాగతించారు.

# శబరిమల తదితర ప్రాంతాల్లో మహిళలకు ప్రవేశం

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ఈ అంశంపై విచారణ చేపట్టేందుకు 9 మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించింది. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టడానికి ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 22 వరకు రెండు వారాల సమయం కేటాయిస్తున్నట్లు అత్యున్నత న్యాయస్థానం ప్రకటించింది. ఈ అంశంపై ఏప్రిల్ 7న ఉదయం 10.30 గంటలకు విచారణ ప్రారంభమవుతుందని తెలిపింది. శబరిమలతో పాటు దర్గాలు, మసీదుల్లోకి ముస్లిం మహిళల ప్రవేశం, ఇతర మతస్థుల్ని పెళ్లాడే పార్సీ మహిళలకు మతపరమైన ప్రాంగణాల్లోకి ప్రవేశం లేకపోవడం వంటి అంశాల పైనా విచారణ జరపనుంది. 2019లో అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే ఏర్పాటుచేసిన 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం సమీక్ష పిటిషన్ల నిర్వహణను ఇప్పటికే నిర్ణయించిందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. అయితే కొవిడ్ కారణంగా ఈ అంశంపై విచారణలను అకస్మాత్తుగా రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. దాదాపు ఐదేళ్ల తర్వాత మరో కొత్త ధర్మాసనంతో దీనిపై విచారణ జరపనున్నట్లు తెలిపారు.


# మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది

(మొదటి పేజీ తరువాయి)

అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని రామచందర్ రావు అన్నారు. భైంసాలో బీజేపీ విజయం సాధించకుండా చేయాలని చాలా ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 15 మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టిపోటీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ది రాష్ట్రంలో బీజేపీ ప్రభావం పెరుగుతున్నదానికి నిదర్శనమని రామచందర్ రావు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణ బీజేపీకి ఉత్సాహాన్ని నింపాయని రామచందర్ రావు పేర్కొన్నారు.

# నేటి నుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు

- రెండ్రోజుల పాటు జరుగనున్న అంతర్జాతీయ సదస్సు
- సదస్సును ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి 16 :** తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 మంగళవారం నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), ఆటోమేషన్ వంటివి లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్ రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలపై ఈ సదస్సులో లోతైన చర్చలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అంతర్జాతీయ స్థాయి నిపుణులు పాల్గొంటారు. పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, ఆమ్జెన్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ పాల్గొననున్నారు. వీరితో పాటు 50కి పైగా దేశాల నుండి సుమారు 4,000 మంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు , ఫార్మా దిగ్గజాలు ఈ వేదికపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన అనేక కీలక అంశాలతో పాటు నెక్స్ట్ జనరేషన్ బయోలాజిక్స్.. ఔషధ తయారీలో వస్తున్న నూతన మార్పులు. ఏఐ / డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్.. డేటా అనలిటిక్స్ , ఏఐ సాయంతో రోగ నిర్ధారణ, చికిత్స. తెలంగాణ రైజింగ్ 2047.. 2047 నాటికి తెలంగాణను వరల్డ్-క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్‌గా మార్చే రోడ్‌మ్యాప్. ఆర్ / డీ (పరిశోధన).. గ్లోబల్ హెల్త్ ఇంపాక్ట్ , కొత్త వ్యాధుల చికిత్సకు అవసరమైన మౌలిక వసతులు వంటి వాటిపై చర్చాగోష్ఠులు నిర్వహించనున్నారు. ఈ సదస్సు ద్వారా హైదరాబాద్ నగరం ప్రపంచ లైఫ్ సైన్సెస్ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోనుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో సుమారు 9,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, 175కి పైగా ప్రదర్శనకారులు ఈ సదస్సు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. దేశంలోనే అతిపెద్ద 'టెక్‌బయో' హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సదస్సు రూపుదిద్దుకుంది.

# సోమవారం రోజు భక్తులతో కిటకిటలాడిన శివాలయంలు







**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 16(డిడి9వార్త న్యూస్):-** బజార్ హత్నూర్ మండలం లోని బజార్ హత్నూర్ శివాలయం, దేగామ హనుమాన్ ఆలయం, గిర్నూర్ శివాలయం,బుతాయి శివమందిర్,పిప్పిరి,గోకొండ,మహాదేవుని మందిరం వర్త మన్నూర్లో రాజరాజేషుడు ఆలయం తదితర గ్రామాలలో మహారాత్రి శివరాత్రి వేడుకలలో భాగంగా సోమవారం రోజు కూడా శివాలయంలు భక్తుల తాకిడితో కిట కిటలాడాయి. ఆదివారం ఉపవాసదీక్షలు చేపట్టిన భక్తులు భజన, జాగరణ పూర్తిచేసి ఈ రోజు ఉపవాస దీక్షను విడిచి పెట్టారు. విడిచి పెట్టె ముందు ఉదయం ఆలయాలకుచేరుకొనిపూజలుచేసి ,లింగాబి .షేకంలు చేసి,కొత్త శనగలతో కూడిన పప్పు,బెల్లంతో కల్పి ఫలహారం, పంచినపిదప ఇంటికి వెళ్లి ఉపవాసం లు విడిచి పెట్టారు. ఈ ఆయాగ్రామాల్లో కూడా ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకు శివునికి పూజలు జరిపిన పిదప భోజన ఏర్పాట్లు చేశారు.

# అధ్యాత్మిక చింతనలో మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు.





**బజార్ హత్నూర్, ఫిబ్రవరి,16(డిడి9వార్త న్యూస్** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని మాధాపుర్ గ్రామంలో శ్రీ భగవాన్ ఘడ్ శ్రీ కృష్ణ మహారాజ్ శాస్త్రి,భగవాన్ ఘడ్ ఉత్తర అధికారిక కార్యక్రమంలో ఆదిలాబాద్ మాజీ ఎంపీడఎమ్మెల్యే,రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు అయిన సోయం బాపూరావు సోమవారం రోజు పాల్గొన్నారు. పూజలో పాల్గొని శాస్త్రి ఆశీస్సులు పొందారు. ఆయన వెంట అక్కేపెల్లి లక్ష్మణ్,డాక్టర్ బాలాజీ, తదితరులు ఉన్నారు.

# కామారెడ్డి బస్ స్టాండులో దొంగతనాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం







**కామారెడ్డి, ఫిబ్రవరి 16(డిడి9 వార్త):** సోమవారం కామారెడ్డి బస్ స్టాండ్‌లో దొంగతనాలు, సైబర్ నేరాలు, ఇంటి దగ్గరే ఎఫ్ఐఆర్ నమోదు విధానం వంటి అంశాలపై పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు పలు సూచనలు అందించారు. సైబర్ నేరాలకు గురైనట్లయితే టోల్ ఫ్రీ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. అదేవిధంగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు పాటించాలని, ఇంటి నుండి బయటకు వెళ్లినప్పుడు తాళాలు భద్రంగా వేసుకోవాలని, ఆభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వివరించారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జ్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ పీసీ సాయిలు మాటలు, పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బస్ స్టాండ్ ప్రయాణికులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ పురపాలక అధ్యక్షురాలుగా బండారి అనూష ఎన్నిక దేగామలో వేడుక.



**బజార్ హత్నూర్, ఫిబ్రవరి, 16(డిడి9వార్త న్యూస్):-** ఆదిలాబాద్ మున్సిపల్ అధ్యక్షురాలుగా బండారి అనూష సతీష్ అయిన సందర్భంగా బజారత్నూర్ మండలంలోని దేగామమ్లో ఆనందోత్సవాలు వెలు వెత్తాయి. గ్రామ పెద్దలు, కాంగ్రెస్ శ్రేణుల కుటుంబ సభ్యులు సోమవారం రోజు సంబరాలు జరుపుకున్నారు. బండారి అనూష సొంత గ్రామం దేగామఅయినందున సంతోషం వ్యక్తం చేస్తూ దేగామలో టపాసులు పేల్చి, తియ్యని పదార్థము (స్వీట్లు)పంచిపెట్టారు. అనూష అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం దేగామకూ ఎంతో గర్వకారణం అని ఆమెకు అభినందనలు తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తులు ఎద్దును దొంగ లించారు.



**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 16(డిడి9వార్త న్యూస్):-** బజార్ హత్నూర్ మండలం గిర్నూర్ గ్రామానికి చెందిన జెర్రి పోతులఆనంద్(81860 55871 ) కు చెందిన తెల్లని రంగు గల ఎద్దుని గురు తెలియని వ్యక్తులు సోమవారం రోజు ఉదయం 10 నుంచి 12 గంటల సమయం లోతీసుకెళ్లారు. ఎద్దు యాజమాని తన గిర్నూర్ సివారంలో కనక దుర్గ జలపాతం వైపు వెళ్లే దారి పక్కనే చెన్లో కట్టేసి ఉంచారు. ఉదయం ఎద్దుకు మేతను తినిపించి అక్కడే కట్టేసి ఉంచిన దాన్ని తీసుకెళ్లినట్లు బాధితుడు రైతే రాజు సమాచారం సోషల్ మీడియా గ్రూప్ వేదికగాతెలిపారు. చేను పక్కన గల చెరువు నుంచి వచ్చే కాలువ లోపల ఎద్దుదొంగలించిన మనిషీ అడుగుజాడలు ఉన్నట్లు వివరాలు తెలిపారు. ఎవరి కంట ఈ ఎద్దు ఆగపించిన(కనపడిన)ఫోన్ నెంబర్లు 7287880409--8186055871 కు సమాచారం అందించాలని బాధితుని తరపు వారు కోరారు.

# బాన్సువాడ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కాసుల విజయ బాలరాజు బాధ్యతల స్వీకారం






**బాన్సువాడ,ఫిబ్రవరి 16(డిడి9 వార్త):** బాన్సువాడ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కాసుల విజయ బాలరాజు, వైస్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన రేష్మా బేగం ఏజాజ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి 5వ వార్డు కౌన్సిలర్ కాసుల విజయ బాలరాజు ఏకైక నామినేషన్ దాఖలు కావడంతో ఆమెను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. అలాగే వైస్ చైర్‌పర్సన్ పదవికి 18వ వార్డు కౌన్సిలర్ రేష్మా బేగం ఏజాజ్ ఏకైక నామినేషన్ దాఖలు కావడంతో ఆమెను కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ మరియు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లందరికీ పోచారం భాస్కర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాసుల రోహిత్, బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శీతాకాలానికి బైబై.. తెలంగాణలో పెరిగిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు.





**బజార్హత్నూర్, ఫిబ్రవరి 16(డిడి9వార్త న్యూస్):-** మూడు నెలలకు పైగా కొనసాగిన శీతాకాల పరిస్థితుల నుండి పూర్తిగా విరామం తీసుకుని, తెలంగాణలో కనిష్ట, గరిష్ట ఉష్ణోగ్రతలు పెరగడం ప్రారంభించాయి. హైదరాబాద్‌లోని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలంగాణలోని అన్ని ప్రాంతాలలో స్పష్టమైన ఉష్ణోగ్రతలలో స్థిరమైన పెరుగుదలను సూచించింది. బిఇది వేసవి కాలం వచ్చిందనడానికి స్పష్టమైన సంకేతం. సోమవారం ఐఎండీ–హైదరాబాద్ దీర్ఘకాల వాతావరణ సూచన ప్రకారం, వేసవి లాంటి పరిస్థితులకు మారుతుందని, రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం, వర్షాలు ఉండవని సూచించింది. బి బిగరిష్ట పగటి ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెల్సియస్, 34 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉండవచ్చు. కనిష్ట ఉష్ణోగ్రతలు 18 డిగ్రీల సెల్సియస్ నుండి 19 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటాయని ఐఎండీ హైదరాబాద్ తెలిపింది. ఉదయం వేళల్లో తేలికపాటి పొగమంచు లేదా పొగమంచు ఉండవచ్చు. మధ్యాహ్నం వేళల్లో ఎక్కువగా పొడిగా, ఎండగా ఉంటుందని అంచనా.

# ఉపవాస దీక్ష విరమణ అనంతరం సోమలింగేశ్వరుని ఆశీస్సులు కోరిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి









**బాన్సువాడ, ఫిబ్రవరి 16(డిడి9 వార్త):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష విరమణ అనంతరం మాజీ డీసీసీబీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి సోమలింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు కోరారు. ఈ సందర్భంగా ఆయన నసురుల్లాబాద్ మండలం దుర్కి శివారు ప్రాంతంలోని ప్రసిద్ధ సోమలింగాల దేవాలయాన్ని సోమవారం దర్శించారు. ఆలయానికి చేరుకున్న పోచారం భాస్కర్ రెడ్డిని ఆలయ నిర్వాహకులు, స్థానిక నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో సోమలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సంక్షేమం, శాంతి, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా భక్తి వాతావరణం నెలకొంది. ఈ పూజ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారితో పోచారం భాస్కర్ రెడ్డి పలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భీంగల్ మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా బోదిరే నాగమణి

**- వైస్ చైర్‌పర్సన్‌గా సంటి లత బాధ్యతల స్వీకారం**



**నిజామాబాద్ జిల్లా 16ఫిబ్రవరి (డీడీ9 వార్త) : .**

భీంగల్ మున్సిపాలిటీకి నూతన సారథులు ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బోదిరే నాగమణి, వైస్ చైర్‌పర్సన్‌గా సంటి లత నర్సయ్య సోమవారం ఘనంగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అధికారులు వారిచే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు మరియు కార్యకర్తలు హాజరయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్‌పర్సన్ బోదిరే నాగమణి మాట్లాడుతూ.. భీంగల్ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. వైస్ చైర్‌పర్సన్ సంటి లత నర్సయ్య మాట్లాడుతూ, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పాలకవర్గం అంతా సమష్టిగా పనిచేస్తామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కామారెడ్డి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

**- అభివృద్ధికి పార్టీలకతీతంగా కలిసిరండి: షబ్బీర్ అలీ**

**- ఎమ్మెల్యే కేవీఆర్‌పై విమర్శలు**

**- పట్టణ అభివృద్ధికి రూ.300 కోట్ల ప్రత్యేక నిధుల హామీ**





**కామారెడ్డి, ఫిబ్రవరి 16(డిడి9 వార్త):** కామారెడ్డి మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ పట్టు సాధించిందని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో నూతన మున్సిపల్ చైర్మన్ ఉమారాణి, కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన ఆయన, పట్టణ అభివృద్ధి ప్రణాళికలు, రాజకీయ పరిస్థితులు మరియు స్థానిక ఎమ్మెల్యే తీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వరకు పార్టీల మధ్య పోటీ సహజమని, కానీ ఎన్నికల అనంతరం అందరూ కలిసి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మద్దతుతో 22 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, 11 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్ల సహకారంతో ఉమా రాణి చైర్మన్‌గా ఎన్నికయ్యారని, వైస్ చైర్మన్ పదవి బీఆర్ఎస్‌కు దక్కిందని వివరించారు. అవినీతి రహిత మున్సిపాలిటీగా కామారెడ్డిని తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధిపై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేసిన షబ్బీర్ అలీ, నిజామాబాద్ స్మార్ట్ సిటీకి భారీ నిధులు కేటాయించిన నేపథ్యంలో కామారెడ్డికి కూడా రూ. 500 కోట్ల నిధులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. దీనికి స్పందించిన సీఎం ప్రత్యేక నిధుల కింద రూ. 300 కోట్లు మంజూరు చేయడానికి హామీ ఇచ్చారని వెల్లడించారు. ఇప్పటికే రూ. 200 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావడమే లక్ష్యమని పేర్కొన్న ఆయన, 80 కిలోమీటర్ల మేర అంతర్గత పైప్‌లైన్ పనులు వేగంగా సాగుతున్నాయని, మార్చి చివరి నాటికి సమస్య పరిష్కారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని, వచ్చే నెలలో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అండర్ గ్రౌండ్ సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించిన తర్వాతే రోడ్డు విస్తరణ పనులు చేపడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించిన షబ్బీర్ అలీ అవినీతి ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని, భూముల వ్యవహారాలపై ప్రశ్నలు లేవనెత్తారు. తన రాజకీయ జీవితం పారదర్శకమైందని, 45 ఏళ్లలో తనపై ఒక్క కేసు కూడా లేదని అన్నారు. ఎమ్మెల్యే గత రాజకీయ వ్యవహారాలను ప్రస్తావిస్తూ విమర్శలు చేశారు. ఇదిలా ఉండగా, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పని చేయాలని సూచించారు. అవినీతి ఆరోపణలు ఎదురైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ పారదర్శక పాలన అందించాలని దిశానిర్దేశం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్‌కు సిపి పరామర్శ




**నిజామాబాద్ జిల్లా 16ఫిబ్రవరి (డీడీ9 వార్త) : .**

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోలీస్ కానిస్టేబుల్ ఎన్.గంగా ప్రసాద్‌ను నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య సోమవారం పరామర్శించారు. జిల్లా పాస్‌పోర్ట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ 1921 (గంగా ప్రసాద్) ఈ నెల 15న జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆయనను చికిత్స నిమిత్తం నగరంలోని మెడికవర్ హాస్పిటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న సీపీ ఆసుపత్రికి చేరుకొని కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రసాద్‌కు అందుతున్న చికిత్స గురించి అక్కడ ఉన్న వైద్య బృందంతో సిపి చర్చించారు. బాధితుడికి ఎటువంటి లోటు లేకుండా మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. అనంతరం బాధితుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. పోలీస్ శాఖ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ధైర్యంగా ఉండాలని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ మణిదీప్ రెడ్డి, డాక్టర్ వను, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి, ఫిబ్రవరి 16(డిడి9 వార్త):** జిల్లాలో మార్చి 2026లో నిర్వహించబడనున్న ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. సోమవారం మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పరీక్షల ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణలో భాగంగా భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచిన ప్రశ్నాపత్రాల రక్షణ కోసం 24 గంటలపాటు 14 మంది సాయుధ గార్డులను నియమించనున్నారు. అలాగే ప్రశ్నాపత్రాల పంపిణీ కోసం ఐదు మార్గాలలో సాయుధ గార్డులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 65 పరీక్షా కేంద్రాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షా సమయాల్లో ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు కేంద్రాల పరిసరాల్లో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ విధుల కోసం ముగ్గురు పోలీసు అధికారులను నియమించాలని సూచించారు. డీఈఓ కార్యాలయంలో పోలీస్ వైర్‌లెస్ సెట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రెవెన్యూ శాఖ ద్వారా పరీక్షా రోజుల్లో ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు కేంద్రాల పరిసర ప్రాంతాల్లో యూ/ఎస్ 163 బిఎన్ఎస్ఎస్ (మాజీ 144 సీఆర్‌పీసీ) అమలు చేయనున్నట్లు తెలిపారు. 'సి' కేటగిరీ కేంద్రాల్లో సిట్టింగ్ స్క్వాడ్‌లుగా 12 మంది రెవెన్యూ అధికారులను నియమించనున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు ముగ్గురు డిప్యూటీ తహశీల్దార్ స్థాయి అధికారులను నియమించాలని సూచించారు. ట్రెజరీ శాఖ పరీక్షల నిర్వహణకు సంబంధించిన బిల్లులను సకాలంలో ఆమోదించాలని, గోప్య సామగ్రి భద్రపరచుటకు ఐడిఓసి ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌ను



వినియోగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం నుండి రహస్య సామగ్రి స్వీకరణకు జాయింట్ కస్టోడియన్‌ను నియమించనున్నట్లు తెలిపారు. రవాణా సౌకర్యాల విషయానికొస్తే, పరీక్షా రోజుల్లో విద్యార్థుల కోసం అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశిం చారు. గ్రామాల నుండి కేంద్రాలకు ఉదయం 8:00 గంటల లోపు, పరీక్షల అనంతరం మధ్యా హ్నం 1:00 గంటల తర్వాత ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉండాలని సూచించారు. పోస్టాఫీ సుల నుండి జిల్లా కేంద్రానికి ఎస్ఎస్‌సి పార్శిల్స్ రవాణాకు కూడా బస్సు సౌకర్యం కల్పించాలని తెలిపారు. పరీక్షా కాలంలో నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రథమ చికిత్స కిట్, అవసరమైన మందులు, ఏఎన్ఎం సిబ్బంది అందుబాటులో ఉండేలా వైద్య శాఖ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోస్టల్ శాఖ ద్వారా పరీక్షా మెటీరియల్ పార్శిల్స్ సాయంత్రం 4 గంటల వరకు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని, గోప్య వస్తువులు సురక్షితంగా సీల్డ్ కవర్లలో పంపిణీ చేయాలని సూచించారు. జిల్లాలో ఎస్ఎస్‌సి పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, డీఈఓ రాజు, ఇంటర్మీడియట్ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాలూరలో మిన్నంటిన కుస్తీ పోటీల సందడి

**- ఘనంగా శివరాత్రి ఉత్సవాలు.. ఉత్సాహంగా కొనసాగిన జాతర**




**బోధన్, నిజామాబాద్ జిల్లా 16ఫిబ్రవరి (డీడీ9 వార్త) : .**

సాలూర మండల కేంద్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు అంబరాన్నంటాయి. పండుగను పురస్కరించుకుని సోమవారం నిర్వహించిన కుస్తీ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. తరతరాలుగా వస్తున్న ఆనవాయితీని పాటిస్తూ నిర్వహించిన ఈ మల్లయుద్ధ విన్యాసాలు అశేష జనవాహినిని అలరించాయి. శివనామస్మరణతో మారుమోగుతున్న ప్రాంగణంలో, పహిల్వాన్లు తమ భుజబలాన్ని ప్రదర్శిస్తూ హోరాహోరీగా తలపడ్డారు. చిన్నపిల్లల ఆటవస్తువులు, మిఠాయి దుకాణాలు, రంగుల రాట్నాలతో జాతర ప్రాంగణం కళకళలాడింది. గ్రామ పోలీస్ పటేల్ వెంకట్ పటేల్ మాట్లాడుతూ.. పురాతన కాలం నుండి వస్తున్న ఈ కుస్తీ పోటీల సంప్రదాయాన్ని కాపాడటం మన బాధ్యతని, నేటి యువతకు ఈ క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకే ఏటా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గెలుపొందిన విజేతలకు గ్రామ కమిటీ ప్రతినిధులు నగదు బహుమతులను అందజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామా పెద్దలు సొక్క రవి, లోకప్పగారి లక్ష్మణ్, సంగేపు భూమయ్య, ఇల్తెపు గంగారాం, బుద్దే లక్ష్మణ్, నీరడి నగేష్, గంటె లక్ష్మణ్, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, పెద్దలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ధ్యానలింగేశ్వరుని సన్నిధిలో భక్తి పారవశ్యం

**- ఘనంగా అన్నప్రసాద వితరణ.. ఉపవాస దీక్షల విరమణ**

**- నాలుగు శతాబ్దాల చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రం**

**- రామాయణ కాలం నాటి విశిష్టత.. భక్తుల పోటెత్తుతున్న వైనం**







**నిజామాబాద్ జిల్లా 16ఫిబ్రవరి (డీడీ9 వార్త) : .**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భీంగల్ మండలంలోని శ్రీ ధ్యాన లింగేశ్వర స్వామి ఆలయం భక్తుల శివనామ స్మరణతో మారుమోగింది. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు, సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని తమ దీక్షలను విరమించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు, తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ క్షేత్రానికి సుమారు 400 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందని ఆలయ అర్చకులు వెల్లడించారు. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు దండకారణ్య మార్గంలో సంచరిస్తున్న సమయంలో ప్రతిష్ఠించిన లింగాన్ని పోలి ఈ ధ్యాన లింగేశ్వర స్వామి ఉండటం విశేషమని చరిత్ర పరిశోధకులు పేర్కొంటున్నారు. రజాకార్ల కాలంలో కొంతమేర శిథిలావస్థకు చేరిన ఈ ఆలయాన్ని, తర్వాతి కాలంలో భక్తుల కృషితో పునరుద్ధరించారు. ఇక్కడ ధ్యానం చేస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని, మనసు ప్రశాంతంగా మారుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఏటా భక్తుల రద్దీ పెరుగుతుండటంతో ఆలయ ప్రాంగణంలో వసతుల కొరత ఏర్పడుతోంది. ముఖ్యంగా దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు వసతి, తాగునీరు, ఇతర కనీస సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించాలని అర్చకులు కోరుతున్నారు. దాతలు సైతం ముందుకు వచ్చి ఈ పవిత్ర క్షేత్ర అభివృద్ధికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# బోధన్ మున్సిపల్ పీఠంపై హస్తం జెండా

- రెండోసారి ఛైర్‌పర్సన్‌గా తూము పద్మ బాధ్యతలు
- వైస్ ఛైర్మన్‌గా మీర్ ఇలియాజ్ అలీ

**బోధన్, నిజామాబాద్ జిల్లా 16ఫిబ్రవరి (డీడీ9 వార్త) : .**
బోధన్ మున్సిపల్ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలైంది. పట్టణ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా తూము పద్మ శరత్ రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఆమె ఛైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. గత పాలకవర్గంలోనూ ఛైర్‌పర్సన్‌గా సేవలందించిన పద్మ తాజా సమీకరణాల నేపథ్యంలో మరోసారి ఈ కీలక పదవిని దక్కించుకోవడం విశేషం. గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున కౌన్సిలర్‌గా గెలిచిన తూము పద్మ, ఆ తర్వాత ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల



నేపథ్యంలో ఆమె తన భర్త శరత్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థినిగా 35వ వార్డు నుంచి పోటీ చేసిన పద్మ ఘనవిజయం సాధించారు. అదేవిధంగా ఆమె భర్త తూము శరత్ రెడ్డి కూడా 25వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించి, కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. ఇలా దంపతులిద్దరూ కౌన్సిలర్లుగా గెలుపొందడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఈ క్రమంలోనే ఎంఐఎం పార్టీతో కుదిరిన అవగాహనతో మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా ఎంఐఎం అభ్యర్థి మీర్ ఇలియాజ్ అలీ ఎన్నికయ్యారు. ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్ల ఎన్నిక ప్రక్రియ ముగిసిన అనంతరం అధికారులు వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

# నిజామాబాద్ మేయర్ పీఠం కాంగ్రెస్ కైవసం

- ఎంఐఎం మద్దతుతో మేయర్‌గా కూరగాయల ఉమారాణి
- డిప్యూటీ మేయర్‌గా సల్మా తహసీన్ ఎన్నిక

**నిజామాబాద్ జిల్లా 16ఫిబ్రవరి (డీడీ9 వార్త) : .**
నిజామాబాద్ నగర పాలక సంస్థలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఎంఐఎం మద్దతుతో కాంగ్రెస్ పార్టీ మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో 49వ డివిజన్ కార్పొరేటర్ కూరగాయల ఉమారాణి మేయర్‌గా, 54వ డివిజన్‌కు చెందిన ఎంఐఎం అభ్యర్థి సల్మా తహసీన్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు.ప్రిసైడింగ్ అధికారి సమక్షంలో నూతన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం ముగిసింది. అనంతరం జరిగిన ఎన్నికలో సభ్యులు చేతులెత్తి మేయర్‌ను ఎన్నుకున్నారు. కాంగ్రెస్‌కు 14 మంది ఎంఐఎం కార్పొరేటర్లతో పాటు, బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఏకైక కార్పొరేటర్ పేట విజయలక్ష్మి మద్దతు పలికారు. దీంతో ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్లతో కలిపి కాంగ్రెస్





బలం 34కు చేరింది. కాగా, బీజేపీకి 31 ఓట్లు లభించాయి. దీంతో అధికారులు కూరగాయల ఉమారాణిని మేయర్‌గా ప్రకటించారు.గురువుకు తగ్గ శిష్యుడు.. మిత్రుల బంధం మేయర్ ఉమారాణి భర్త కూరగాయల రమేష్ (కరాటే రమేష్) కు, పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌కు మధ్య ఉన్న చిరకాల స్నేహం ఈ గెలుపులో కీలక పాత్ర పోషించింది. మహేష్‌కుమార్ గౌడ్ వద్దే రమేష్ కరాటే శిక్షణ పొందడం విశేషం. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రమేష్, గత మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, ఈసారి తన భార్య ఉమారాణిని బరిలోకి దింపి విజయం సాధించడమే కాకుండా మేయర్ పీఠాన్ని సాధించి సత్తా చాటారు. నగరంలో క్రీడారంగం అభివృద్ధికి రమేష్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు.

# ఆర్మూర్ మున్సిపల్ నూతన సారథులుగా గొనె లహరి, వెంకట్ రెడ్డి

- అట్టహాసంగా ప్రమాణ స్వీకార మహోత్సవం
- పట్టణ సమగ్ర అభివృద్ధియే మా లక్ష్యం: ఛైర్ పర్సన్ గొనె లహరి



**నిజామాబాద్ జిల్లా 16ఫిబ్రవరి (డీడీ9 వార్త) : .**
ఆర్మూర్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం కొలువుదీరింది. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో



నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ ఛైర్ పర్సన్‌గా గొనె లహరి, వైస్ ఛైర్ పర్సన్‌గా కాటిపల్లి వెంకట్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ అభిగ్యాన్ మాల్వీయ నూతనంగా ఎన్నికైన ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్‌లతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. రాజ్యాంగబద్ధంగా తమ బాధ్యతలను నిర్వహిస్తామని, ప్రజలకు జవాబుదారీగా ఉంటామని వారు ప్రమాణం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ వారికి అధికారిక ప్రమాణ పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఛైర్ పర్సన్ గొనె లహరి మాట్లాడుతూ.. ఆర్మూర్ పట్టణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తామని, వార్డుల వారీగా సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రాజకీయ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్‌లను గజమాలలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# సాలూరలో కమనీయంగా శ్రీనివాస కల్యాణం

- భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వరస్వామి వివాహ మహోత్సవం
- ప్రజ్ఞశ్రీ పాఠశాల ఆవరణలో ఆధ్యాత్మిక శోభ
- మిద్దెల లత, రాజు దంపతుల ఆధ్వర్యంలో వేడుకలు



**బోధన్, నిజామాబాద్ జిల్లా 16ఫిబ్రవరి (డీడీ9 వార్త) : .**
సాలూర మండల కేంద్రంలోని ప్రజ్ఞశ్రీ పాఠశాల ప్రాంగణం సోమవారం ఆధ్యాత్మిక రంగులమయమైంది. శ్రీలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. మిద్దెల లత రాజు దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తన్మయత్వం చెందారు. అర్చక స్వాముల వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. పుణ్యాహవాచనం, మాంగళ్య ధారణ ఘట్టాలను అత్యంత భక్తిశ్రద్ధలతో





నిర్వహించారు. భక్తుల గోవింద నామ స్మరణతో పాఠశాల ప్రాంగణం మారుమోగింది.అచ్చం వేంకటేశ్వరుడిలా.. విద్యార్థుల వేషధారణఈ కల్యాణ మహోత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిలిచి ంది విద్యార్థుల వేషధారణ. పాఠశాల విద్యార్థులు శ్రీనివాసుడు, పద్మావతి అమ్మవార్ల రూపాల్లో అలంకరించుకుని సాక్షాత్తు ఆ దేవదేవుడే ధరణికి దిగివచ్చాడా అన్నట్లుగా భక్తులకు కనువిందు



చేశారు. చిన్నారుల వేషధారణ, వారి ముఖాల్లోని దైవిక కళాకాంతులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కల్యాణ క్రతువు జరుగుతున్న సమయంలో విద్యార్థులు ప్రదర్శించిన భక్తి నృత్యాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని రెట్టింపు చేశాయి. అన్నమయ్య కీర్తనలు, గోవింద నామాలకు అనుగుణంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి. చిన్నారుల అభినయం, భక్తిభావం కల్యాణ శోభను మరింత పెంచాయి.మహోత్సవానికి విచ్చేసిన భక్తులందరికీ నిర్వాహకులు భోజన తాంబూలాదులను ఏర్పాటు చేశారు. లోక కల్యాణం కోసం, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ఈ వేడుకను నిర్వహించినట్లు మిద్దెల లత రాజు దంపతులు తెలిపారు. కార్యక్రమంలో సాలూర ప్రజలు, విద్యాసంస్థల , ఉపాధ్యాయులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాచార హక్కుకు బ్యానర్ల గ్రహణం

- తహసీల్దార్ కార్యాలయంలో మరుగున పడ్డ ఆర్టీఐ బోర్డు

**బోధన్, నిజామాబాద్ జిల్లా 16ఫిబ్రవరి (డీడీ9 వార్త) : .**
ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత కోసం ఉద్దేశించిన సమాచార హక్కు చట్టం సాలూర తహసీల్దార్ కార్యాలయంలో అపహాస్యమవుతోంది. నిబంధనల ప్రకారం కార్యాలయం ముఖద్వారం వద్ద స్పష్టంగా కనిపించాల్సిన సమాచార హక్కు బోర్డు, ప్రస్తుతం ఇతర బ్యానర్ల చాటున కనుమరుగైంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా బోర్డుపై వేరే బ్యానర్లు కట్టడంతో, సమాచారం కోసం వచ్చే సామాన్యులకు అప్పిలేట్ అధికారుల వివరాలు తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం సెక్షన్ 4(1)బి ప్రకారం పౌర సమాచార అధికారులు, వారి ఫోన్ నంబర్లు ఇతర వివరాలతో కూడిన బోర్డును ప్రదర్శించాలి. కానీ ఇక్కడ మాత్రం పాత బోర్డుపై ప్రచార బ్యానర్లు, ఇతర పోస్టర్లు అంటించడంతో అది దేనికి




సంబంధించిన బోర్డో కూడా గుర్తుపట్టలేని స్థితిలో ఉంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏం జరుగుతుందో తెలుసుకునే హక్కు ప్రజలకు లేకుండా చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. చట్టం గురించి అవగాహన కల్పించాల్సిన అధికారులే ఇలా బోర్డులను కప్పివేయడం ఏంటని? సామాజిక కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాదు, సమాచార హక్కు చట్టాన్ని ఉద్దేశపూర్వకంగా నీరుగార్చడమేనని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆర్టీఐ బోర్డును సామాన్య ప్రజలకు అందుబాటులోపునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# దత్తాత్రేయ మందిరం వద్ద అన్నప్రసాద వితరణ



**బోధన్, నిజామాబాద్ జిల్లా 16ఫిబ్రవరి (డీడీ9 వార్త) : .**
సాలూర మండల కేంద్రంలోని తెనుగు గల్లిలో గల శ్రీ దత్తాత్రేయస్వామి మందిరం వద్ద సోమవారం భక్తిభావం వెల్లివిరిసింది. మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. శివరాత్రి పర్వదినం ముగియడంతో దీక్షలో ఉన్న భక్తులందరూ స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి తమ ఉపవాసాలను విరమించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ముకుంద్, కృష్ణ, రాజు, వంకాయల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకే దక్కిన కరీంనగర్ మేయర్ పీఠం



**కరీంనగర్:** కరీంనగర్ మేయర్ పీఠం ఏ పార్టీకి దక్కనుందనే ఉత్కంఠకు తెర పడింది. కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకుంది. మేయర్‌గా ఆ పార్టీకి చెందిన కొలగాని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో మేయర్ పీఠాన్ని కమలదళం దక్కించుకుంది. డిప్యూటీ మేయర్‌గా అదే పార్టీకి చెందిన సునీల్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటించారు. కరీంనగర్ మేయర్ పీఠాన్ని దక్కించుకోవడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. మేయర్ పదవికి పోటీ పడ్డ కాంగ్రెస్ అభ్యర్థికి 21 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ తటస్థంగా వ్యవహరించింది.అధికార దుర్వినియోగం చేశారు : కరీంనగర్ గడ్డ మీద ప్రజాస్వామ్యం నిలబడిందని బండి సంజయ్ అన్నారు. మేయర్?గా ఎన్నికైన కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్?గా ఎన్నికైన సునీల్ రావుకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రజల సహకారంతో ఇది సాధ్యం అయిందని తెలిపారు. పక్క పార్టీలతో జరిగిన కబడ్డీ కప్?లో బీజేపీ గెలిచిందన్నారు. కాంగ్రెస్ నేతలు అనేక కుట్రలకు పాల్పడ్డారని, అవన్నీ బయటికి చెప్పలేమని పేర్కొన్నారు. కరీంనగర్ బల్దియాపై కాషాయ జెండా ఎగురవేయాలన్న కల నెలవేరిందని గుర్తు చేశారు.కరీంనగర్?లో మూడు పార్టీలు కలిశాయి : ప్రభుత్వం ఏర్పడాలన్న పోవాలన్నా కరీంనగర్ నుంచే, అందుకే బీజేపీని అడ్డుకునేందుకు అనేక కుట్రలు పద్దారని వివర్శించారు. కార్పొరేటర్లు అందరూ వెళ్లి కేంద్ర మంత్రి, సీఎంను కలిసి నిధుల కోసం అడుగుతామని, మేయర్?గా బీజేపీ నేత కాకుండా అనేక ప్రచారాలు చేశారని, వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న, అమ్మవారిని నమ్ముకొన్నామని అన్నారు. ప్రజల మద్దతు ఉన్నప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎందుకు కుట్రలు చేశారో అర్థం కాలేదని, మేజిక్ ఫిగర్ లేకున్నా ఎందుకు కుట్రలు పన్నారో తెలియదని, చీకటి ఒప్పందాలు చేసుకున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఆట ప్రారంభిస్తే ఇప్పుడు తాము ముగించామని, కరీంనగర్?లో మూడు పార్టీలు కలిసి మమల్ని అడ్డుకున్నారని ఆరోపించారు. మీరంతా ఒక్కటే అని రుజువయిందని అన్నారు."ఎన్నికల వరకే రాజకీయాలు ఆ తర్వాత రాజకీయాలు పక్కనపెట్టాలి. కరీంనగర్‌ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే ఎన్నికల బరిలోకి దిగాం. కరీంనగర్ అభివృద్ధికి కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులనూ కలుస్తాం. బీజేపీ మేయర్ ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయినా వదిలేది లేదు. బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలన్నీ కలిసి సాధించింది ఏంటి?. ఎన్నికల్లో మేం గెలిచినా మేయర్‌గా ఓడించేందుకు మూడు పార్టీలు కలిసి కుట్రలు చేశాయి."– బండి సంజయ్, కేంద్రమంత్రి
ప్రమాణ స్వీకారం : అంతకు మందు కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రత్యేక అధికారి ఆర్డీవో మహేష్ సభ్యులతో ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్, మానకొండూరు ఎమ్మెల్యే, ఎక్స్ అఫిషియో సభ్యుడు సత్యనారాయణ హాజరైయ్యారు.
కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్?తో బండి సంజయ్
కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్?తో బండి సంజయ్ (జూం దీప్తుతీఫ్)
ఓ రిసార్టులో వేర్వేరుగా క్యాంపులు : 66 స్థానాలున్న కరీంనగర్ కార్పొరేషన్‌లో జీజేపీ అత్యధికంగా 30 స్థానాల్లో గెలిచినప్పటికీ బల నిరూపణ చేసుకొని పీఠాన్ని కైవసం చేసుకుంటుందా? అనే ఉత్కంఠ నెలకొంది. ఎట్టి పరిస్థితుల్లో మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని బండి సంజయ్ రెండ్రోజుల క్రితం ధీమా వ్యక్తం చేసినా ఆదివారం చోటుచేసుకున్న పరిణామాలు ఆసక్తిని రేపాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, ఆల్ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) సభ్యులు, స్వతంత్రులు కలిసి ఎలాగైనా కార్పొరేషన్‌ను తమకు అనుకూలంగా మలచుకోవాలనే విధంగా చక్రం తిప్పారని సమాచారం. ఇందులో భాగంగానే హైదరాబాద్ నగర శివారులోని ఓ రిసార్టులో వేర్వేరుగా క్యాంపులు నిర్వహించినట్లు తెలుస్తోంది. మేయర్ పదవి కోసం ఇరువర్గాల (కాంగ్రెస్, బీజేపీ) మధ్య సంఖ్యాపరంగా దోబూచులాట కొనసాగింది. చివరికి మేయర్ పీఠాన్ని బీజేపీనే దక్కించుకుంది.




# ఫౌజీ షూటింగ్‌లో ప్రభాస్‌కు గాయం

ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం ఫౌజీ షూటింగ్‌లో స్వల్ప ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ప్రభాస్ కింద పడిపోవడంతో చేతులకు చిన్న గాయాలు అయినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. చిత్ర బృందం వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించగా, గాయాలు తీవ్రంగా లేవని తెలిసింది. వైద్యులు ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ప్రభాస్ సురక్షితంగానే ఉన్నారని, త్వరలోనే మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నారని యూనిట్ తెలిపింది. ఈ వార్తతో అభిమానులు తొలుత ఆందోళన చెందగా, గాయాలు చిన్నవేనని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. 'ఫౌజీ' చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో సీతారామంతో ప్రశంసలు అందుకున్న ఆయన, ఈసారి మరింత ఎమోషన్‌తో కూడిన యాక్షన్ డ్రామాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని టాక్. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడి పాత్రలో కనిపించ నున్నారని సమాచారం. దేశభక్తి, ప్రేమ, త్యాగం వంటి అంశాలతో కథ నడుస్తుందని తెలుస్తోంది. గుర్రపు స్వారీతో కూడిన హై వోల్టేజ్ చేజింగ్ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలవనుందని, భారీ సెట్స్ మరియు విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సన్నివేశాలను రూపొందిస్తున్నారని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్రంలో ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# 22న ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి రెండో పాట

ఏపీ ఉప ముఖ్యమంత్రి, పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్‌పై అభిమానుల్లో అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది మార్చి 26న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు ఇప్పటికే నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రం నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన తొలి పాట 'దేఖ్లేంగే సాలా' ఫ్యాన్స్‌ను ఫిదా చేయగా.. ఇప్పుడు రెండో సింగిల్ విడుదలకు చిత్రబృందం సిద్ధమైంది. ఆరా ఆఫ్ ఉస్తాద్ పేరుతో రానున్న ఈ పవర్‌ఫుల్ యాంథమ్‌ను ఈ నెల 22న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా తాజాగా కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. యాక్షన్, ఎమోషన్, ఫ్యామిలీ డ్రామా మిక్స్‌తో ఈ చిత్రం భారీ మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. తాజా పోస్టర్‌లో పవన్ కల్యాణ్ ఎదుట భారీ జనసముద్రం కనిపించడం ఆకట్టుకుంటుండగా.. ప్రస్తుతం అది సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. గబ్బర్ సింగ్ తర్వాత పవన్ -హరీష్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటం, పైగా డీఎస్పీ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.






# చిరంజీవి చేసిన సాయం చాలా గొప్పది

తెలుగు సినీ పరిశ్రమలోకి ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఎంట్రీ ఇచ్చి మెగాస్టార్ స్థాయికి ఎదిగారు చిరంజీవి. ఎంతో మందికి ఆయన ప్రస్థానం ఓ స్ఫూర్తిదాయకం. అంతేకాదు, యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నటుడు సాయి కుమార్ మాట్లాడుతూ... చిరంజీవి గొప్పదనాన్ని ప్రశంసించారు. అప్పట్లో పవన్ కల్యాణ్ మొదటి సినిమా 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' రిలీజ్‌కు సిద్ధంగా ఉండగా... సాయికుమార్ హీరోగా నటించిన చిత్రం 'పోలీస్ స్టోరీ' తెలుగులో డబ్ అయ్యి రిలీజ్ కావాల్సి ఉంది. సాయికుమార్ డబ్బింగ్ ఆర్టిస్ట్‌గానే గుర్తింపు పొందారు కాబట్టి, తెలుగులో హీరోగా మార్కెట్ లేదని భావించారు. దీంతో, మీరు ఈ సినిమాను ప్రమోట్ చేస్తే బాగుంటుందని చిరంజీవిని అడిగారు. అయితే, తమ విన్నపాన్ని తొలుత చిరంజీవి సున్నితంగా తిరస్కరించారని సాయికుమార్ తెలిపారు. తాను బాగుందని చెబితే సినిమాకు ప్రేక్షకులు వస్తారని... కానీ, సినిమా బాగోకపోతే తనను తిట్టుకుంటారని చిరంజీవి అన్నారని చెప్పారు. కానీ, తాను పట్టుబట్టడంతో చిరంజీవి సినిమా చూశారని... ఆ తర్వాత తన నటనను అభినందించడమే కాకుండా... ప్రమోషన్ కోసం ఒక వీడియో కూడా చేశారని తెలిపారు. ఆ వీడియో వల్ల 'పోలీస్ స్టోరీ'కి భారీ ఓపెనింగ్స్ వచ్చాయని సాయికుమార్ వెల్లడించారు. ఇప్పుడు ఆ జ్ఞాపకాన్ని గుర్తుచేసుకుంటూ సాయికుమార్ గర్వంగా చెబుతూ... "ఒక పక్క తమ్ముడి సినిమా రిలీజ్ ఉండగా... మరో పక్క చిన్న సినిమాను, యంగ్ యాక్టర్‌ను ఎంకరేజ్ చేయడం చిరు గారి గొప్పదనం" అని కితాబునిచ్చారు.

# సిద్ధూతో క్రేజీ డైరెక్టర్



స్టార్ బాయ్ సిద్ధూ డీజె టిల్లు, -టిల్లూ స్క్వేర్ సినిమాలతో తనదైన మార్కు క్రైమ్ కామెడీ సినిమాలని అందించిన బ్యాక్ టు బ్యాక్ సూపర్ హిట్‌లని సొంతం చేసుకున్నాడు. మంచి మార్కెట్‌ని ఏర్పరచుకున్న సిద్ధూ జొన్నలగడ్డ ఆ తరువాత స్పై కామెడీ డ్రామా అంటూ చేసిన -జాక్-, రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో చేసిన -తెలుసు కదా- చిత్రాలు బ్యాక్‌టు బ్యాక్ బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశకు గురి చేశాయి. ప్రస్తుతం రవికాంత్ పేరేపు డైరెక్ట్ చేస్తున్న మూవీలో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.ఇదిలా ఉంటే సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో వరుసగా సక్సెస్‌లని సొంతం చేసుకుని క్రేజీ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న వెంకీ అట్లూరితో కలిసి సిద్ధూ జొన్నలగడ్డ ఓ క్రేజీ ప్రాజెక్ట్ని చేయబోతున్నాడని తెలిసింది. ప్రస్తుతం వెంకీ అట్లూరి కోలీవుడ్ స్టార్ సూర్య కథానాయకుడిగా ఓ భారీ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. -ప్రేమలు- ఫేమ్ మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీకి -విశ్వనాథం అండ్ సన్స్- అనే టైటిల్‌ని పరిశీలిస్తున్నారు. షూటింగ్ చివరి దశకు చేరుకోవడంతో పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలు పెట్టారు.ఈ నేపథ్యంలోనే వెంకీ అట్లూరి ఫస్ట్ టైమ్ స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డతో కలిసి పని చేయబోతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే వీరిద్దరు కలిసి వర్క్ చేయబోయేది థియేట్రికల్ మూవీ కోసం కాదని, వెబ్ సిరీస్ కోసమని తెలిసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్ కోసం వీరిద్దరు కలిసి వర్క్ చేయబోతున్నారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నట్టుగా టాలీవుడ్ వర్గాల కథనం.ఫ్యామిలీ ఎమోషన్స్‌కు ఎంటర్‌టైన్‌మెంట్‌ని జోడించి సినిమాలు రూపొందించడంతో దిట్ట అని వెంకీ అట్లూరి ఇప్పటికే -లక్కీ భాస్కర్- సినిమాతో నిరూపించుకున్నాడు. లైఫ్‌లో ఓడిపోయిన ఓ ఫ్యామిలీ మ్యాన్ ఎమోషనల్ జర్నీగా ఈ మూవీని వెంకీ అట్లూరి తెరకెక్కించిన తీరు ప్రతి ఒక్కరినీ విశేషం ఆకట్టుకుంది. ఓటీటీలోనూ ఈ మూవీకి మంచి ఆదరణ లభించడం, వెంకీ అట్లూరి టేకింగ్‌కి ప్రశంసలు దక్కడంతో నెట్ ఫ్లిక్స్‌లో వీవర్షిప్ పెరిగిందట. థియేట్రికల్ రిలీజ్‌కు మించి ఈ మూవీకి ఓటీటీలో ఆదరణ దక్కింది.ఫ్యామిలీ ఆడియన్స్ ఆదరణ పెరగడంతో వెంకీ సినిమాలకు నెట్ ఫ్లిక్స్‌లో మంచి డిమాండ్ ఏర్పడింది. దానికి సిద్ధూ జొన్నలగడ్డ కూడా తోడవ్వడంతో యూత్ ఆడియన్స్ కూడా ఎట్రాక్ట్ అయ్యే అవకాశం ఉందని గ్రహించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ ఈ క్రేజీ కాంబినేషన్‌లో వెబ్ సిరీస్‌కు ప్లాన్ చేస్తున్నాడు. నెట్‌ఫ్లిక్స్ కూడా సపోర్ట్ చేస్తుండటంతో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి.

# సింగర్ గా మెప్పిస్తున్న రాశీఖన్నా!



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ హీరోయిన్ రాశీ ఖన్నా ఆలపించిన శివ్ కైలాషోం కే వాసి భక్తిగీతం దేశవ్యాప్తంగా విశేష స్పందనను రాబట్టుకుంటోంది. రాశీఖన్నాకు నటిగానే కాకుండా సింగర్ గా కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇప్పటికే రాశీ సింగర్ గా పలు పాటలు పాడారు. అయితే ఇప్పటివరకు రాశీ పాడింది కేవలం సినిమాల్లోని పాటలే.కానీ ఇప్పుడు రాశీ దేవుని పాట పాడి అందరినీ మెప్పిస్తోంది. మహా శివుడిపై తనకున్న ఆత్మీయ భక్తిని హృదయపూర్వకంగా వ్యక్తం చేస్తూ ఆమె ఆలపించిన పాట ఆధ్యాత్మిక స్పర్శతో అందరినీ ఆకట్టుకుంటోంది. అంతేకాదు, ఈ సాంగ్ గురించి రాశీ సోషల్ మీడియా లో షేర్ చేసుకున్న ఎమోషనల్ మెసేజ్ కూడా ఫ్యాన్స్ ను కదిలిస్తోంది.ఈ పాట అహంకారాన్ని తొలగించి, అంతరంగాన్ని మేల్కొలిపి, పరమశక్తి అయిన మహా శివునికి సంపూర్ణ సమర్పణ భావాన్ని కలిగించే ప్రార్థనలా అనిపించిందని, మహా శివరాత్రి లాంటి పవిత్ర రోజున ఈ పాటను ఆలపించడం తనకు అపారమైన ఆనందాన్నిచ్చిందని రాశీ తన పోస్టులో పేర్కొన్నారు. ఇక పాటలో రాశీ గొంతులోని మృదుత్వం, భావ వ్యక్తీకరణలోని నిష్కళంకత గీతాన్ని మరింత ప్రభావవంతంగా నిలబెట్టాయి.

ఇక రాశీ కెరీర్ విషయానికొస్తే తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సినిమాలు, సిరీస్‌లు చేస్తూ గ్లామర్ పాత్రలతో పాటూ పాత్ర ప్రధానమైన సినిమాల్లోనూ నటించి ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పుడు ఈ భక్తి గీతంతో మరోసారి ఆడియన్స్ ను ఆకట్టుకున్న రాశీ, యాక్టింగ్ తోనే కాదు, స్వరంతో కూడా హృదయాల్ని గెలుచుకోవచ్చని నిరూపించారు.

ప్రస్తుతం రాశీ పలు భాషల్లో బిజీగా ఉన్నారు. తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన ఆమె నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా రిలీజ్ కు రెడీ అవుతోంది. ఫర్జీ సెకండ్ పార్ట్ లో కూడా రాశీ కీలక పాత్రలో కనిపించనున్నారు. బాలీవుడ్ లో తన స్థానాన్ని మరింత స్ట్రాంగ్ చేసుకునే దిశగా రాశీ అడుగులేస్తున్నారు. ఓ వైపు హీరోయిన్ గా సత్తా చాటుతూనే, మరోవైపు సింగర్ గా కూడా సత్తా చాటుతూ మల్టీ టాలెంటెడ్ హీరోయిన్ గా ఇండస్ట్రీలో రాణిస్తున్నారు.

# నాలుగు రోజుల్లో రిలీజ్.. సినిమా పేరు మార్చేశారు..




సాధారణంగా సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుందంటే చిత్ర యూనిట్ ప్రమోషన్స్‌లో వేగం పెంచుతుంది. వివిధ ఛానెల్‌కి ఇంటర్వ్యూలు ఇస్తూ.. పాటలు, టీజర్, ట్రైలర్‌లు విడుదల చేస్తూ.. హంగామా చేస్తారు. కానీ, ఓ సినిమా మాత్రం విడుదలకు మరో నాలుగు రోజులు ఉండగా.. ఏకంగా సినిమా టైటిల్‌నే మార్చేశారు. ఆ సినిమానే సుహాస్, శివానీ నాగరం జంటగా నటించిన 'హే భగవాన్'. గోపీ అచ్చర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఫిబ్రవరి 20న విడుదల కానుంది. అయితే సెన్సార్ బోర్డు ఈ సినిమా పేరు మార్చాలని సూచించింది. దీంతో చిత్ర బృందం 'హే భగవాన్' అనే టైటిల్‌ను 'హే బల్‌వంత్'గా మార్చింది. మారింది పేరు మాత్రమే అని.. వినోదం ఏ మాత్రం తగ్గదని చిత్ర నిర్మాణ సంస్థ పేర్కొంది. అయితే ఇలా సినిమా విడుదలకు ముందు చిత్రం టైటిల్ మార్చాలని ఒత్తిడి తేవడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' అనే సినిమాకి కూడా టైటిల్ మార్చాలని లేకపోతే 'ఎ' సర్టిఫికేట్ ఇస్తామని సెన్సార్ బోర్డు హెచ్చరించింది. అయితే ఆ చిత్ర నిర్మాత 'ఎ' సర్టిఫికేట్ వచ్చిన ఫర్వాలేదు.. టైటిల్ మార్చేది లేదని.. అలాగే సినిమా విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో సినిమాకు బోర్డు 'ఎ' సర్టిఫికేట్ ఇచ్చింది.